ప్రజాశక్తి
ఆదివారం 17 డిసెంబరు 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

గన్నవరంలో నిర్వహించిన బాలోత్సవంలో చిన్నారుల ప్రదర్శనలు

గన్నవరంలో ఉత్సాహంగా బాలోత్సవం...

బాలల్లో ఉన్న సజనాత్మకతను వెలికితీసి.. వారిలోని ప్రతిభాపాటవాలను చాటిచెప్పేందుకు గన్నవరంలో శనివారం నిర్వహించిన ద్వితీయ బాలల పండగ (బాలోత్సవం)కు అనూహ్య స్పందన లభించింది. దాదాపు 54 పాఠశాలలకు చెందిన బాలబాలికలు వివిధ అంశాల్లో తమ ప్రతిభను చాటేందుకు బాలోత్సవంను వేదికగా చేసుకున్నారు. గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు వల్లభనేని రమేష్ చంద్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 15 వేదికలపై జూనియర్, సీనియర్ విభాగాలకు పోటీలను నిర్వహించారు. కథారచన, భరతనాట్యం, కూచిపూడి, నీతిపద్యాలు, చిత్రలేఖనం, వకత్వం, ఏకపాత్రాభినయం, ఫోక్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్, స్పెల్బీ, సినీ, లలిత, జానపద గీతాలు, క్విజ్, వ్యర్థంతో అర్థం, మట్టి బొమ్మలు, ఫ్యాషన్ షో, రైతు, సామాజిక రుగ్మతలపై నాటికలు, డాన్సులు బాల బాలికలు ఆద్యంతం ఆకట్టుకునే రీతిలో ప్రదర్శనలు ఇచ్చి చూప్పర్ల కళ్ళను కట్టి పడవేశారు.

(పూర్తి వివరాలు 5వ పేజీలో)

అప్పుల భారం...రైతుకు ఎంతో కష్టం...

❁పది రోజుల్లో ఇద్దరు కౌలు రైతుల ఆత్మహత్య ❁మరో కౌలు రైతు ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాలు కౌలు రైతులను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండించిన పంటలను మిచౌంగ్ తుపాను నీట ముంచింది. మనస్తాపానికి గురైన కౌలు రైతులు అప్పులు తీరే దారిలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 10 రోజుల వ్యవధిలో కృష్ణాజిల్లాలో ఇద్దరు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మరో కౌలు రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది.

ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన రైతు పల్లపోతు బాలకృష్ణ(40) ఎకరం సొంత భూమికి తోడు గ్రామంలోని బంధువుల భూమి తొమ్మిది ఎకరాలు కౌలుకు తీసుకుని గత కొన్నేళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. గత రెండేళ్లలో పంట పెట్టుబడులకు భార్య మెడలో పుస్తెలతో సహా మొత్తం బంగారాన్ని బ్యాంకులో తనఖా పెట్టారు. ఎకరం పొలంపై మార్టిగేజ్ లోన్ తీసుకున్నారు. మొత్తం రూ.10 లక్షలు అప్పులయ్యాయి. గత ఏడాది తుపాను దెబ్బకు పంట దెబ్బతింది. పంట పెట్టుబడులు మిగల్లేదు. తాజాగా మిచౌంగ్ తుపానుకు తిరిగి పంట నీట మునిగడం చూసి మనస్తాపానికి గురయ్యాడు. ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకే పెనమలూరు మండలం చోడవరం గ్రామ దళితవాడకు చెందిన కౌలు రైతు చోడవరపు తిరుపతయ్య (50) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఐదు ఎకరాల్లో పంట నీటమునగడంతో అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లక్షలు పెట్టుబడి పెట్టి వాస్తవంగా పంటలు సాగు చేసిన ఈ ఇద్దరు రైతులకు పంట సాగు హక్కు ధృవీకరణ పత్రాలు (సిసిఆర్‌సిసి) లేవు. దీంతో వీరి కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారం ఎంతవరకు అందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కోడూరు మండలం వి.కొత్తపాలెం గ్రామానికి చెందిన మరో కౌలు రైతు బాదర్ల సూర్య ప్రభాకరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. సకాలంలో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడారు.

తిరుపతయ్య మృతదేహం

పరిహారం, బీమాలు భూ యజమానులకే !

కౌలు రైతులను ఆదుకోవడానికి మెరుగైన చట్టం తీసుకు వచ్చామని ప్రభుత్వం చెప్పే మాటలు ఆచరణలో నీటిమూటలుగా మారాయి. భూ యజమాని అనుమతితోనే పంట సాగు హక్కు ధృవీకరణ పత్రం (సిసిఆర్‌సి) ఇవ్వాలని నూతన చట్టంలో నిబంధన పెట్టడం కౌలు రైతుల పాలిట శాపంగా మారింది. దీంతో వాస్తవ సాగుదారులైన కౌలు రైతుల్లో అత్యధికులకు సిసిఆర్‌సిలు అందడం లేదు. జిల్లాలో రెండు లక్షల మందికిపైగా కౌలు రైతులు అత్యధికంగా 80 శాతం విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తున్నారు. అయితే 52 వేల మందికి మాత్రమే ప్రభుత్వం సిసిఆర్‌సిలు మంజూరు చేసింది. సిసిఆర్‌సిలు ఉండి ఈ క్రాప్‌లో నమోదైన కౌలు రైతులకే బ్యాంకుల ద్వారా పంట పెట్టుబడి రుణాలు, విపత్తు సమయంలో ప్రభుత్వ పరిహారం, బీమా సదుపాయాలు అందే అవకాశం ఉంటుంది. కానీ కౌలు రైతులు నిబంధనలు పెట్టడంతో మిచౌంగ్ తుపానుకు నష్టపోయిన ఎక్కువ మంది కౌలు రైతులకు కనీసం ఊరట దక్కని పరిస్థితి నెలకొంది. దీంతో కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

పంచకర్ల రంగారావు,

ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి

తుపానుకు ఎక్కువగా కౌలు రైతులే నష్టపోయారు. అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి. విపత్తులో నష్టపోయిన కౌలు రైతులకు కౌలు తగ్గించడానికి భూ యజమానుతో చర్చించేందుకు ఆర్బిట్రేషన్ కమిటీలు వేయాలి. పంట నష్టపోయిన కౌలు రైతులకు పరిహారం, బీమా అందించడానికి చర్యలు తీసుకోవాలి.

ఆకాశంలో కూరగాయల ధరలు

● వంగ, బెండ రూ.56 ● దొండ రూ.60 ● ఉల్లికి కృత్రిమ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఇటీవల విరుచుకుపడిన మిచౌంగ్ తుపాను ప్రభావం కూరగాయలపైనా పడింది. ఒక పక్క పంటలు నష్ట పోయి రైతులు కన్నీటి పర్యంత మవుతుంటే మరోపక్క అధిక ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. తుపాను వల్ల కురిసిన భారీ వర్షాలు, వీచిన ఈదురు గాలులతో పంటల దిగుబడులు తగ్గడంతో టమోటా, ఉల్లి, మిర్చితోపాటు ఇతర కూరగాయల ధరలు పెరిగాయి. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే 2.5 వేల హెక్టార్లలో మిర్చి పంట తుపాను కారణంగా దెబ్బతినింది. మరో 1200 హెక్టార్లలో ఇతర కూరగాయలు, ఆకుకూరల పంటలు నీట మునిగాయి. సహజంగా ఈ సీజన్లో టమోటా పంట ఎక్కువగానే అందుబాటులో ఉంటుంది. అటు రాయలసీమ, మదనపల్లి ప్రాంతాలతోపాటు ఎన్టీఆర్ జిల్లాలోని ఏ.కొండూరు, చుట్టుపక్కల మండలాల్లో దీనిని సాగు చేస్తారు. దీంతో స్థానిక పంట కూడా అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలో సాధారణంగా కిలో టమోటా ధర రూ.14 నుంచి రూ.18లోపు ఉంటుంది. దీంతోపాటు మిర్చి కూడా అందుబాటులోనే ఉండేది. అయితే రైతు బజార్లలో నవంబరు 30 వరకు తక్కువ రేట్లు పలికిన వంగ, బెండ, దొండ వంటి కూరగాయల ధరలు ప్రస్తుతం రెండింతలయ్యాయి. కిలో వంకాయలు రూ.30, బెండకాయలు రూ.28, కాకర రూ.26, బీరకాయ రూ.28, గోరు చిక్కుడు రూ.30, బీన్స్ రూ.60, చామ దుంప రూ.38, దొండ రూ.22లకు విక్రయించారు. కానీ శనివారం ధరల ప్రకారం వంకాయలపై రూ.26, బెండకాయలు రూ. 28, కాకర రూ.18, బీర రూ.28, గోరు చిక్కుడు రూ.12, దొండపై రూ.38 వరకు అదనంగా పెరిగాయి. ఎన్టీఆర్ జిల్లాలో పటమట, భవానీపురం, కృష్ణలంక, కేదారేశ్వరపేట, అజిత్ సింగ్‌నగర్, పాయకాపురం, మైలవరం, ఇబ్రహీంపట్నం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట తదితర రైతు బజార్లలో ఇవే ధరలకు

(మిగతా 6లో)

రైతుబజార్లలో కూరగాయల ధరలు

కూరగాయల రకం	కిలో ధర (రూ.ల్లో)
టమోటా	24
వంగ	56
బెండ	56
మిర్చి	32
పండు మిర్చి	80
కాకర	44
బీర	56
క్యారెట్	40
దొండ	60
గోరు చిక్కుడు	42
దోస	32
బీన్స్	90
చామ దుంప	44
ఉల్లి	38
ఫ్రెంచ్ బీన్స్	60

(వార్తలు లోపలి పేజీల్లో)

విజయవాడలో అంగన్వాడీల నిరసన

తాళాలు పగులగొడితే ఊరుకోం

● స్పందించిన ప్రజలు ● అడ్డుకోవడంతో వెనుదిరిగిన సచివాలయ సిబ్బంది

● అంగన్వాడీలకు గర్భిణులు, పిల్లల తల్లుల మద్దతు ● కళ్లకు గంతలతో నిరసన

మచిలీపట్నంలో అంగన్వాడీల నిరసన

తాళాలు పగులగొడితే ఊరుకోం

స్పందించిన ప్రజలు - అడ్డుకోవడంతో వెనుదిరిగిన సచివాలయ సిబ్బంది

అంగన్వాడీలకు గర్భిణులు, పిల్లల తల్లుల మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ : మూతులకు నల్లగుడ్డలు కట్టుకొని అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అంగన్‌వాడీలు చేసిన నినాదాలతో ధర్నా చౌక్ హోరెత్తింది. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెనుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా అంగన్‌వాడీ యూనియన్ నేతలతో చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించకపోతే విశాల ఐక్య ఉద్యమం ద్వారా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెన్షనర్స్ సంఘం నాయకులు ఎంఎన్‌పాత్రుడు, మీ-సేవ ఎంప్లాయిూస్ యూనియన్ (సిఐటియు) నాయకులు నాగేశ్వరరావు, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ, యూనియన్ నాయకులు జయనీ రత్న కుమారి, యల్లారాణి, ఉమాదేవి పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలో అల్లూరు సెక్టార్‌లో 24 అంగన్వాడీ కేంద్రాలు, వీరులపాడు సెక్టార్‌లో 27 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి శనివారం ఉదయం నుండి సిడిపిఒ అధికారుల సమక్షంలో తాళాలు పగలగొట్టి కొత్త తాళాలు ఏర్పాటు చేశారు. అంగన్వాడీ సామాను విచ్ఛిన్నం చేయడం ప్రయత్నాన్ని ఆయా గ్రామాల్లో ప్రజలు అడ్డుకున్నారు. తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి అహ్మద్ గౌస్ డిమాండ్ చేశారు. **తిరువూరు :** గంపలగూడెం మండలం, పెనుగొలనులోని మధ్య అంగన్వాడీ కేంద్రం తాళాన్ని శనివారం పగలగొట్టారు. ఈ విషయం తిరువూరులోజరుగుతున్న ఆందోళనలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్త కె.లింగమ్మకు తెలియడంతో ఆమె అక్కడే స్పృహ కోల్పోయింది. వెంటనే సిఐటియు నాయకులు, సహచర కార్యకర్తలు ఆమెను హుటాహుటిన తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.వెంక టేశ్వరరావు. సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సత్యవతి, జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ ఆసుపత్రి కెళ్ళి లింగమ్మను పరామర్శించారు. **జగ్గయ్యపేట:** ఈ ఆందోళన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సిపిఐ నాయకులు అంబోధి శివాజీ జై శ్రీనివాసరావు ఆశ వర్కర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్మియా 5వ నాయకులు ఎస్ నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి మధు కుమారి, అంజమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

తాళాలు పగలగొడుతుండగా అడ్డుకున్న నాయకులు

షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మొత్తం తొమ్మిది అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిలో కొన్ని కేంద్రాలను సచివాలయ సిబ్బంది తాళాలు పగలగొట్టి తెరిచారు. రెండు కేంద్రాలను సచివాలయ సిబ్బంది తాళాలు పగలగొడుతుండగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు కోటా కృష్ణ అడ్డుకున్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చకుండా వారి సమస్యల కొరకు అంగన్వాడీలు ఆందోళన చేస్తుండగా అంగన్వాడి కేంద్రాల తాళాలు పలగొట్టడం ఏంటని ప్రశ్నించి అడ్డుకున్నారు. దీంతో చేసేదిలేక సచివాలయ సిబ్బంది వేనుతిరిగారు.

తాళాలు పగలగొట్టడంపై సిఐ కార్యాలయంలో ఫిర్యాదు

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పట్టణంతో పాటు మండలంలో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడంపై అంగన్వాడీ నాయకులు పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. **బిక్షాటన : నందిగామ :** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నందిగామలో అంగనవాడీ వర్కర్స్ చేపట్టిన బిక్షాటనకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. నందిగామ తహశీల్దారు కార్యాలయం వద్ద నుండి గాంధీ సెంటర్, మెయిన్ బజార్, పాత బస్టాండ్, భారత టాకీస్ సెంటర్ వరకు కార్మికులు బిక్షాటన చేశారు. . సిఐటియు నాయకులు సయ్యద్ ఖాసిం, ఎసోబు, పలువురు నాయకత్వం వహించారు. మాజీ మంత్రి నెట్టం రఘురామ్ అంగనవాడీ వర్కర్స్ ఆందోళనకు సంఘీభావం తెలిపారు. బిఎస్‌పి నాయకులు, ఎన్టీఆర్ అభిమానసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు, మాజీ ఎంపిపి మన్నె కళావతి, కొండూరు మాజీ సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు సంఘీభావం తెలిపారు **భవానీపురం :** పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్ పరిధిలోని 221 నెంబర్ గల అంగన్ వాడీ కేంద్రం తాళాలు పగులకొడుతున్న సచివాలయ సెక్రటరీ అధికారుల తీరును ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి ఆధ్వర్యంలో శనివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి అంగన్ వాడీ కేంద్రం తాళాలు పగులకొట్టడానికి వచ్చిన సచివాలయ సెక్రటరీ, సంబంధిత అధికారులను అడ్డుకున్నారు. దీంతో సచివాలయ సిబ్బంది వెనుతిరగక తప్పలేదు. **తిరువూరు :** సచివాలయ ఉద్యోగులు, ఐసిడిఎస్ అధికారులు, ప్రయివేటు వ్యక్తుల ద్వారా తాళాలు పగలగొడుతున్నారని, వెంటనే కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు శనివారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు టిఎన్‌టియుసి నియోజకవర్గ కన్వీనర్ తుమ్మలపల్లి పుల్లారావు, టిడిపి నాయకులు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షు లు జి.రామకష్ణ సంఘీభావం తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకుని తహశీల్దార్ కార్యాలయం ముందు మనవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు జెట్టి.వెంకటేశ్వరరావు, బి.వెంక టేశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పులిచెర్ల పద్మ, ఎం.నాగమణి, పద్మ వెంకటరమణ, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు **మైలవరం :** పాదయాత్ర సమయంలో సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయమని కోరితే అంగన్వాడీలను వేధించడం ఎంతవరకు సబబని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం మైలవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన చేసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి బోసు బొమ్మ సెంటర్లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమైన చర్యన్నారు. కార్మికులకు సమ్మె చేసుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని సాధ్యమైనంత త్వరగా అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం, ఇబ్రహీంపట్నం, జి కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శి సిహెచ్.సుధాకర్, మహేష్, బాలకష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు పుష్ప కుమారి, శారద, విజయలక్ష్మి, మాణిక్యం మైలవరం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలం పరిధిలోని నరసరావుపాలెం అంగన్వాడీ కేంద్రాలు ఎంపిటిసి రమణారెడ్డి తాళాలు పగలగొట్టడంతో స్థానికులు మండిపడ్డారు. ప్రజాప్రతినిధులే ఇలాంటి చర్యలకు పాల్పడితే మాకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. **(ప్ర.వి)**

తిరువూరులో పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఇన్‌సెట్‌లో (ఆస్పత్రిలో అంగన్వాడీ కార్యకర్త)

జగ్గయ్యపేటలో

నందిగామలో భిక్షాటన చేస్తూ...

విజయవాడలో

భవానీపురంలో ఆందోళన

ప్రభుత్వ మొండి వైఖరి తగదు : సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : ప్రకాష్ నగర్ గులాబీ తోట శాంతినగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడానికి ప్రయత్నించగా ప్రజాసంఘాలు లబ్ధిదారులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ అంగన్వాడి ఆయాలకు రోజుకు 216 రూపాయలు టీచర్లకు రోజుకు 383 రూపాయిలు మాత్రమే జీతం ఇస్తూ పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచమంటే ప్రభుత్వం నిరాకరించడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి అంగన్వాడి న్యాయమైన కోరికలు తీర్చాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేసినారు లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని అంగన్వాడి ఉద్యమానికి ప్రజలు అండగా నిలుస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు ఐద్వా, తదితర సంఘాలు నేతలు కె.శ్రీదేవి బి.రామరావు సిహెచ్ శ్రీనివాస్ కష్ణమూర్తి ఆశ నాగరాజు సిహెచ్ అరుణ పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

బలవంతంగా తాళాలు వేస్తున్నారు : అంగన్వాడీ చిన్నారి తల్లి జి.సునంద

వీరులపాడు : అంగన్వాడీలకు బలవంంగా తాళాలు వేస్తున్నారు. కేంద్రంలోని దేవినేని వెంకటరమణ బీసీ కాలనీలో అంగన్వాడీ కేంద్రం టీచర్లు, ఆయాలు మా పిల్లల్ని బాధ్యతగా చూస్కుంటున్నారు. క్రమశిక్షణ నేర్పుతున్నారు. వారి కష్టానికి ప్రతిఫలం ఇమ్మని అడుగుతుంటే బలవంతంగా వారి బాధ్యతలు మరొకరికి కట్టబెట్టాలని చూస్తున్నారు. ఇది అన్యాయం.

గర్భిణులకు సలహాలిస్తూ సేవలందిస్తున్నారు : చెన్నారావుపాలెం వాసి (గర్భిణీ)

గర్భిణులకు మంచి సలహాలిస్తున్నారు. ఇప్పుడు అంగన్వాడీ కేంద్రం బాధ్యతలు కొత్తవారికి అప్పగిస్తే వారు ఏరకమైన సేవలందిస్తారు. అంగన్వాడీ టీచర్ల స్థానంలో ఎవరున్నా వారి బాధ్యత కొత్తవారు నిర్వర్తించలేరు. ఒకసారి పరిశీలించి సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించండి.

అంగన్వాడీల పొట్టకొట్టొద్దు : శైలజ

మండలంలో చెన్నారావు పాలానికి చెందిన అంగన్వాడీ కేంద్ర టీచర్లు మా పిల్లలకు మంచి తర్ఫీదును ఇస్తున్నారు. పౌష్టికాహారం ఇస్తున్నారు. పిల్లలను చక్కగా చూస్కుంటున్నారు. ఎలాంటి ప్రయోజనం లేకుండా తాత్కాలిక సిబ్బందికి కేంద్రం బాధ్యతలు అప్పగించి అంగన్వాడీల పొట్టకొట్టొద్దు. **(ప్ర.వి)**

మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవార్డు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రభుత్వ ఉత్తమ వనరుల సమీకరణ అవార్డును అందుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్లరవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23లో రూ 2.9 కోట్ల విలువగల నూతన క్లాస్ రూమ్‌లో, డిజిటల్ సెమినార్ హాల్, డిజిటల్ లైబ్రరీ, అదనపు తరగతి గదులు, నూతన కంప్యూటర్ ల్యాబ్‌ల నిర్వహణ, అధునాతన టెక్నాలజీలతో డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి నిర్మించారని దీంతో తమ కళాశాల ఈ అవార్డును అందుకుందని అన్నారు. కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ వారి ప్రజ్ఞా వార్షికోత్సవ సందర్భంగా అనంతపురం జిల్లాలో డాక్టర్ పోలా భాస్కర్, సిసిఇ ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్‌ల నుండి ప్రిన్సిపల్ రవి తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుమందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన కంచికచర్లలో చోటుచేసుకుంది. కంచికచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్యం అందించిన వివరాలు ప్రకారం కంచికచర్ల హనుమాన్ పేటకు చెందిన పబ్బతి సత్యనారాయణ (55) అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు తాళలేక శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పేరకలపాడు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద పడిపోయి కొట్టుమిట్టాడుతున్న సత్యనారాయణను గమనించిన కొందరు హైవే అంబులెన్స్ కు ఫోన్ చేశారు. వెంటనే అతనిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిపిఎం సీనియర్ నాయకుడు మల్లెల మృతి

సాంబశివరావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం (ఫైల్)

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి సిపిఎం సీనియర్ నాయకుడు మల్లెల సాంబశివ రావు (74) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడు తున్న ఆయన విజయవాడ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. 40 సంవత్సరాలకు పైగా సీపీఎం పార్టీలో క్రియాశీలకంగా అనేక ఉద్యమాల్లో పనిచేశారు. ఆయన మృతికి కొండపల్లి సీపీఎం పట్టణ కమిటీ సంతాపం తెలిపింది. సాంబశివరావు భౌతికకాయానికి సీపీఎం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మతి పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ ఉన్నారు.

నియామకం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా తన్నీరు నాగేంద్ర, మైనార్టీ విభాగం జాయింట్ సెక్రటరీగా ఫిరోజ్ ఖాన్ నియమితులైన సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేసిన కమిషనర్

జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను 22, 31 వార్డులలో పర్యటన సమయంలో రోడ్డు నిర్మాణనమునకు చర్యలు తీసుకోనవలని కోరారన్నారు. ఈ మేరకు ఆ వార్డులలో సుమారు రూ.12.00 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శనివారం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. **(ప్ర.వి)**

దుర్గమ్మ సన్నిధిలో దేవాదాయ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ శనివారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్ శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

ఎట్టకేలకు విమానాశ్రయ నిర్వాసితులకు న్యాయం

- రూ.80.48 కోట్లు మంజూరు
- ఫలించిన ఎంఎల్ఎ వంశీ కృషి

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ భూమి ఇదే

ప్రజాశక్తి-గన్నవరం : ఎనిమిది ఏళ్లుగా ఎదురుచూస్తున్న గన్నవరం విమానా శ్రయ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎట్టకేలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ చేసిన కషి ఫలించింది. విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పో యిన నిర్వాసితులకు ఇచ్చిన హామీలను టీడీపీ ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేదు. కనీసం జీవోలు కూడా ఇవ్వలేదు. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దశల వారీగా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది. గహ నిర్మాణాలను సాకారం చేసే దిశగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గతంలో వామపక్షాలు, నిర్వాసితులు కలిసి ఆందోళనలను కూడా చేపట్టారు. దీంతో నిర్వాసితుల పక్షాన వంశీ అనేకసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసి ఆర్ అండ్ ఆర్ పథకం గురించి, నిర్వాసితుల గురించి వివరించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయం కావడంతో సీఎం స్పందించారు. మౌలిక వసతుల కల్పనకు 80 కోట్ల రూపాయలు కేటాయిస్తూ జీవో విడుదల చేశారు.

హామీలు విస్మరించిన గత ప్రభుత్వం

రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం) విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. విస్తరణలో దావాజీగూడెం, అల్లాపురం, బుద్ధవ రంలో ఇళ్లు, స్థలాలు పోతున్న 423 కుటుంబాల కు గహాలు నిర్మించేందుకు 2015లో టీడీపీ ప్రభుత్వం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తీసుకొచ్చింది. ఈ ప్యాకేజీలో భాగంగా గహ నిర్మాణాలకు చిన్నఆవుటపల్లి పరిధిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా సుమారు 52 ఎకరాల భూమి సేకరించారు. ఆ భూమిలో కొద్దిమేర మెరక చేసి.. మౌలిక సదుపాయల కల్పనను అప్పటి ప్రభుత్వం గాలికి వదిలేసింది. కనీసం నిర్వాసితులకు ప్లాట్లు కూడా కేటాయించకుండా చేతులు దులుపుకుంది. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలపై దష్టి సారించింది. రెండుసార్లు నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించి లాటరీ పద్ధతిలో ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసింది. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే వంశీ మోహన్ నిర్వాసితుల సమస్యలను ముఖ్యమం త్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి దష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం ఆదేశాల మేరకు ఆర్అం డ్ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసితుల గహ నిర్మా ణాలకు రెండు దఫాలుగా రూ.4.50 లక్షలు చొప్పన ఒక్కొక్కరికీ రూ.9 లక్షలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది.

సమస్యల పరిష్కారానికి రూ.80.48 కోట్లు మంజూరు..ఎమ్మెల్యే వంశీ



విమానాశ్రయ నిర్వాసితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 80.48 కోట్లు ఖర్చు చేయ నుంది. వీటిలో ఎయిర్పోర్ట్ అవుట్ డ్రెయిన్ కోసం ఇళ్లు తొలగించిన 47 కుటుంబాలకు అద్దె బకాయిలు రూ. 1.21 కోట్లు, ఆర్అంర్డ్ స్థలంలో మౌలి క సదుపాయాలకు రూ.41.20 కోట్లు, గ హ నిర్మాణాలకు రూ.38.06 కోట్లు వ్యయం చేయనుంది. ఇప్పటికే అద్దె బకాయిలు, నిర్వాసితులకు మొదటి విడ తగా గహ నిర్మాణాలకు చెల్లించేందుకు రూ.17.35 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను కాంపిటెంట్ అధారిటీ, గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి ద్వారా నిర్వాసితుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా జమ చేయనున్నారు. ఇంకా గహ నిర్మాణాలకు రెండో విడత నిధులు, ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ స్థలంలో లెవలింగ్, రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాల కోసం మిగిలిన రూ. 63.12 కోట్లు కూడా కేటాయిస్తూ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో నిర్వాసి తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారనీ ఎమ్మెల్యే వంశీ తెలిపారు.

తండ్రిని హత్య చేసిన తనయుడు

మృతుడు మోహన్ రావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని భావదేవరపల్లి గ్రామంలో తండ్రిని హత్య చేసి డీజిల్ పోసి తగులు పెట్టిన ఉదంతం సంచలన సష్టించింది. శుక్రవారం రాత్రి ఆ గ్రామానికి చెందిన బండే మోహన్రావును అతని కుమారుడు పవన్ కళ్యాణ్ ఇంట్లోనే మంచంపై నిద్రిస్తున్న తండ్రి పై డీజిల్ పోసి కాల్చి చంపేశాడు. ఈ ఈ సంఘటనకు ఆ గ్రామం ఒకసారిగా ఉలిక్కిపడింది. మంటలు చూసి చుట్టుపక్కల వారు వచ్చేసరికి మోహన్ రావు మంటలలో మరణించాడని బంధువులు తెలిపారు. శనివారం ఉదయం సమాచారం అందుకున్న అవనిగడ్డ సీఐ ఎల్ రమేష్ నాగాయలంక ఎస్సై సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకొని మోహన్ రావు మతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పంచనామా అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ హత్యకు ఆస్తి వివాదమే కారణం అంటూ బంధువులు ఆరోపించారు. అయితే పవన్ కళ్యాణ్ కు నేరచరిత్ర ఉందని గతంలో కొన్ని సంఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు సిఐ రమేష్ చెప్పారు.

గొలుసు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పరిసర ప్రాంతాల్లో గొలుసు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను ఆత్కూరు పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉంగుటూరు మండలం ఆత్కూరుకు చెందిన ముగ్గిరాల అనూష ఈనెల 11న స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో హైవే సర్వీసు రోడ్డులో నడుచుకుంటూ వెళుతుంది. వెనుక నుంచి బైక్పై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె మెడలో ఉన్న బంగారపు నాంతాడును తెంచుకొని పరారయ్యారు. దీంతో బాధితురాలు ఆత్కూరు పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన ఎస్సై సూర్యశ్రీనివాస్ బందం శనివారం చిన్నఅవుటపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితులు హైదరాబాద్ నగరంలోని కుత్బుల్లాపూర్కు చెందిన పీతంబరం మాధవకష్ణ(గౌతమ్), గుంపన వెంకటరమణగా గుర్తించారు. సదరు యువకుల నుంచి రెండు కాసుల బంగారు నాంతాడు, రెండు సెల్ఫోన్లు, ఓ బైక్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేశారు. పట్టుబడిన నిందితులిద్దరూ విద్యార్థి దశ నుంచి స్నేహితులని.. గత జూన్ నుంచి హనుమాన్ జంక్షన్, రాజమండ్రి, ఏలూరు, తుని ప్రాంతాల్లో కూడా పలు చోరీలకు వీరు పాల్పడినట్లు గుర్తించినట్లు సీఐ నరసింహమూర్తి వివరించారు. వారిని గన్నవరం కోర్టు ఎదుట హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి.చల్లపల్లి. లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వి. ఆర్.కె.నగర్ ఆధ్వర్యాన ఉచిత వైద్య కంటి శిబిరాన్ని శనివారం నర్రా రమాదేవి సాయిబాబు లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్ భవనంలో లయన్ రాయపాటి రాధాకష్ణ సౌజన్యంతో నిర్వహించారు. ఈ శిబిరంలో 59 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 09 మందిని ఆపరేషన్ కు గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ తగిరస సాంబశివరావు, లయన్ ఆర్ రాధాకష్ణ, సెక్రటరీ , లయన్ నర్రా సాయిబాబు, కోశాధికారి, లయన్ యం.వి. కష్ణారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : రోటరీ కమ్యూనిటీ సర్వీసుట్రస్టు ఆధ్వర్యంలో బోళ్లపాడులో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 150 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. జనర ల్ మెడిసిన్ డాక్టర్ డి.రవికుమార్, దంత వైద్యులు ఎల్. అనిత వైద్యసేవ లందించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, సెక్రటరీ నాగసుబ్రమ ణ్యం, సభ్యులు పులి శ్రీనివాసరావు, చింతా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యాసంస్థగా 'వికాస్ రెయిన్‌బో'

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 15న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థల అవార్డుల ప్రధానోత్సవంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన వికాస్ రెయిన్‌బోకు బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ ఎక్స్ అవార్డును వికాస్ రెయిన్‌బో సంస్థ ప్రిన్సిపాల్ పుట్టి రామచంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు. శనివారం స్థానిక వికాస్ రెయిన్‌బోలో జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డును సాధించినందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేట సచివాలయ పరిధిలో నాగేశ్వరరావుపేట, జానకిరాంపురం, లక్ష్మీనారాయణ పురం, గార్లకుంటలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద పొందిన లబ్ధి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు పేట గ్రామంలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు మంత్రిని కోరగా జల జీవన్ మిషన్ కింద మొత్తం రు.1.58 కోట్లతో త్వరలో ప్రతి ఇంటికి కుళాయిలు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో అక్కడక్కడ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని మంత్రిని కోరారు. సచివాలయ నిధుల కింద సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంఛార్జి యెనుమల కొండ, మండల ఎంపీపీ వెలివెల చినబాబు, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారి బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంత్రికి సమస్యలు విన్నవిస్తున్న స్థానికులు

వరి పంట దమ్ము

- కౌలు రైతు కన్నీటి పర్యంతం

ప్రజాశక్తి-పెదపారుపూడి : ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో తుఫాన్ దాటికి పూర్తిగా పాడైపోవడంతో పనలపై ఉన్న వరి పంటను రైతులు దమ్ము చేయిస్తూ కన్నీటి పర్యంతమవుతున్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో నివాసం ఉంటున్న జాజుల ప్రసాదు అనే కౌలు రైతు గ్రామంలోని ఓ రైతు వద్ద సుమారు పది ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటను పండించుకుని చేతికి వస్తుంది బాగానే పండింది. ఈ సంవత్సరం అనుకున్న సమ యంలో తుఫాన్ రూపంలో రైతు ఆశలు నీరుగారేటట్లు చేసింది. ఉన్న పంట పూర్తిగా తడిసిపోవడంతో పాటు మొలకలు రావటంతో పంట పనికిరాకుండా పోయింది. దాంతో రైతు ఏం చేయాలో దిక్కుతో స్థితిలో చేసేదిలేక మినుము పంట అయిన వేసుకుందామని కొంతైనా నష్టం భర్తీ అవుతుంది అనుకుని ఉన్న పంటని దమ్ము ట్రాక్టర్లతో తొక్కించి వేశాడు. కౌలు రైతు జాజుల ప్రసాద్ మాట్లాడుతూ ఎకరానికి రూ.40000 నుండి రూ.50,000 వరకు వరి పంట కోసం ఖర్చు చేశామని ధాన్యం చేతికొచ్చే సమ యంలో తుఫాను రావటంతో పూర్తిగా నష్టపోయామని అన్నారు.

ముగిసిన 'వెలుగుబాట' వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు గ్రామంలో నిర్వహిస్తున్న వెలుగుబాట వేడుకలు శనివారం ముగిశాయి. స్థానిక ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెలుగు బాట రెండవ విడత కార్యక్రమంలో సాంకేతిక విద్య, విజ్ఞానము యొక్క ఆవశ్యకతను ఎస్ ఆర్ జీ ఇ సి కళాశాల అధ్యాపకులు రఫీ ఖాన్ వివరించారు. డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాచారచన, ఒకరితో పోటీలను నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జాకీర్ హుస్సేన్, డాక్టర్ జీఎస్ఎన్ఆర్వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1, 2 పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎపిపియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 రిక్రూట్మెంట్ ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణలకు కష్ణా జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టి, బీసీలకు చెందిన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఇంఛార్జి అధికారి షేక్ షాహిద్ బాబు ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2కు ఈనెల 22 వతేదీ లోగా దరఖాస్తు చేసుకొవాలని, 100 మంది అభ్యర్ధులకు ఈ నెల 27వ తేదీ నుండి 50 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీమెటీరియల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రూప్-1కు అభ్యర్థులు ఈ నెల 31 తేదీ లోగా దరఖాస్తు చేసుకొవాలని, 60 మంది అభ్యర్ధులకు జనవరి నెల 5వ తేదీ నుండి 60 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ మరియు స్టడీమెటీరియల్ ఏర్పాటు చేశామన్నారు. గ్రూప్-2కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఈనెల 22 వతేదీ లోగా, గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణ కావలసిన అభ్యర్థులు ఈ నెల 31 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు స్టడీసర్కిల్ ఫోన్ నంబర్లకు 9505094349, 9966849937 సంప్రదించాలన్నారు.

షరతుల్లేకుండా నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి మోపిదేవి : మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు షరతులు లేకుండా నష్టపరిహారం అందించాలని కష్ణాజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవి మండలం తుఫాను వలన పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించాలని శనివారం మోపిదేవి తాసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ వైసిపిప్రభుత్వం రైతుల కు భరోసా కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, మోర్ల విజయలక్ష్మి, దీవి యుగంధరి, చందన రంగారావు, వేణు, దిడ్ల రాంబాబు పాల్గొన్నారు

విద్యార్థిని సుప్రియకు అభినందనలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా ప్రతిభ చూపాలని, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పైకి తీయడానికి ఆటలు ఎంతో ప్రాధాన్యత ఉందని పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ అన్నారు. పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తలసిల సుప్రియ జాతీయస్థాయిలో హాకీ ఆడడానికి ఈనెల 29వ తేదీన రాజస్థాన్‌కు వెళుతున్న సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కలసిల సుప్రియ ఈనెల 11, 12, 13 తేదీల్లో మదనపల్లిలో జరిగిన ఆటల్లో విజయం సాధించి జాతీయ స్థాయిలో ఆటలకు ఎంపిక అవటం శుభ పరిణామమన్నారు. వ్యాయమ ఉపాధ్యాయులు నారాయణ, గుడివాడ డివైఈవో పద్మ రాణి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుప్రియను అభినందించారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి వ్యక్తికి ఆధ్యాత్మికంతోనే నెమ్మది కలుగుతుందని పలువురు గురువులు పేర్కొన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఏసుక్రీస్తు వలే పోలిన జీవితాన్ని గడిపితే నెమ్మది కలిగి ఉంటారని తెలిపారు. నెమ్మదితోనే ప్రతి కార్యాన్ని సాధించవచ్చని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొప్పు ప్రభాకర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థినులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని అను మైబేబి హాస్పిటల్స్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పావని మాణిక్యపాలెపు అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సైన్స్ అండ్ హుమానీటిస్ ఆధ్వర్యంలో మహిళా రుతు సమస్యలపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ రుతుక్రమ సమయంలో ప్రతి మహిళా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కళాశాలలోని మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శానిటరీ డిస్పోజబుల్ మిషన్‌ను అందించినందుకు యాజమాన్యాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ ఏ రమాదేవి నిర్వహించారు.

విద్యార్థులకు మెమొంటో అందజేస్తున్న డాక్టర్ పావని తదితరులు

మరుపిళ్ళ చిట్టి కార్యాలయం సమరయోధుల చిహ్నం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎంతో ఘన చరిత్ర కలిగిస వన్‌టౌన్ కోమల విలాస్ సెంటర్‌లో గల మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కార్యాలయం స్వాతంత్ర్య పోరాట యోధులకు నెలవుగా వుండేదని, సమరయోధుల చిహ్నంగా వున్న చిట్టి కార్యాలయాన్ని ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం సమంజసం కాదని మరుపిళ్ల చిట్టి కార్యాలయం అధ్యక్షులు పోతిన బేసికంతేశ్వరుడు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ అన్నారు. సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన స్వాతంత్య సమరయోధులు చిట్టి కాంగ్రెస్ కార్యాలయాన్ని ఎండోమెండ్ డిపార్టుమెంట్ వారు కోర్టులో తాము గెలిచామని, ఇది తమదని చెప్పి స్వాధీనం చేసుకోవాలని చేస్తున్న హడావిడి దారుణమన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్పందిస్తూ శనివారం చిట్టికార్యాలయం వద్ద సమావేశమై నిరసన తెలిపారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని నెలరోజులు సమయం ఇచ్చినా, ఈ లోపలే పోలీసులతో స్థానిక అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం స్వాధీనం చేసుకోవాలని హడావిడి సృష్టించటం బాధాకరమన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, ఏఐసీసీ సెక్రెటరీ మయప్పన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు, జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ తదితరులు నిరసన తెలియచేశారు. ఎండోమెంట్ అధికారుల స్వాధీన యత్నాలను నిరోధించే విషయమై హైకోర్టులో పిల్ వేసేందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమవుతున్నారు.

మలబార్‌లో డైమండ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి.రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ నందు డైమండ్ ఫెస్టివల్‌ను ప్రారంభించినట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ అన్నారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్ నందు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పండుగలు, శుభ కార్యాలు సందర్భంగా అన్ని మలబార్ షోరూమ్‌లలో డైమండ్ ఫెస్టివల్‌ను జనవరి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈఫెస్టివల్‌లో మైన్ డైమండ్ఆభరణాల మార్పిడిపై వినియోగదారులు 100 శాతం విలువను పొందవచ్చని , అలాగే కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25 శాతం తగ్గింపు లభిస్తుందన్నారు. ఈఫెస్టివల్‌లో సాలిటైర్, పార్టీవేర్, క్యాజువల్, బ్రైడల్ ఆభరణాలు, స్టేట్‌మెంట్ నెక్‌పీస్‌లు, అద్భుతమైన చెవిపోగులు, స్టడ్స్ రింగ్‌లు, ఎన్నో విభిన్నమైన ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. అత్యున్నత నాణ్యత గల ఆభరణాలను అందిస్తున్నామని, 28 పాయింట్ల నాణ్యత గల తనిఖీ నిర్వహించిన తరువాత విక్రయిస్తున్నామన్నారు. ప్రతి ఆభరణం యొక్క నాణ్యత, స్వచ్ఛత కలిగిఉంటుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తూ జిఐఎ, ఐజిఐ ధృవపత్రాలను పొదవచ్చని తెలిపారు. అన్ని ఆభరణాలపై ఏడాది పాటు ఉచిత బీమా, బై బ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలందిస్తున్నామని పేర్కొన్నారు.

కబేళా సెంటర్లో కుంగిన రోడ్డు

గోతులతో ప్రధాన రహదారి - ప్రమాదాల బారిన వాహనదారులు - పట్టించుకోని నగర పాలకులు

గోతులతో కబేళాలో రోడ్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిత్యం వేలాది వాహనాలు రాకపోకల సాగించే ప్రధాన రహదారి కుంగటంతో రోడ్డు గుంతలమయంగా తయారైంది. దీంతో అటుగా ప్రయాణించే భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ఆ గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్, తదితర రాష్ట్రాల నుంచి వచ్చే భారీ వాహనాలు, లారీలు గొల్లపూడి మీదుగా ఎట్కిన్‌సన్ మీదుగా కబేళా పెట్రోల్ బంక్ టర్నింగ్ తీసుకుని చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పైకి చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌కు సమీపంలోని కబేళా సెంటర్‌లో ప్రధాన రహదారి (రోడ్డు) కుంగిపోయి నాలుగు గోతులు పడ్డాయి. అయితే గత ఏడాది క్రింతం ఎల్అండ్‌టి వారు కబేళా రోడ్డులో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టారు. గట్టు వెనుక ప్రాంతంలోని భవానీపురం నుండి వచ్చే మురుగునీరు అంతా కబేళా డ్రైన్ ద్వారా బుడమేరులో కలిపేలా నిర్మాణం చేశారు. అయితే కబేళాలో ఒకవైపు భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాగా, మరోపక్క ఉన్న డ్రైన్ మురుగు నీటిని కూడా ఈ పెద్ద డ్రైన్‌లోకి కలిపేందుకు కబేళాలోని ప్రధాన రహదారిపై వున్న కల్వర్టు పగులకొట్టి ఎల్అండ్‌టివారు పైపులను వైని దానిపై కల్వర్ట్ నిర్మించకుండా పూడ్చేశారు. అదికూడా రోడ్డుకు మలుపులో కావటంతో భారీ వాహనాల టర్నింగ్ ప్రాంతంలో కావటంతో లోతైన గోతులు పడ్డాయి. రాత్రి సమయంలో కనబడక ఈ గోతుల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోల చక్రాలు గోతుల్లో ఇరుక్కుపోయి పడిపోయి ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఎల్అండ్‌టి అధికారుల నిర్లిప్తత, నిర్లక్ష్యం కారణంగా రోడ్డుకు మధ్యలో పైపులు వేసి, కల్వర్ట్ నిర్మించకుండా రోడ్డు వేసేయటంతో గోతుల మయంగా తయారయ్యాయని వాహనదారులు, స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కబేళా సెంటర్‌లోని రోడ్డు కుంగిపోయి గోతులపడిన ప్రాంతాన్ని పరిశీలన చేసి యుద్ధ ప్రాతిపదికన ప్రమాదాలు నివారించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పోలీస్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ దాదాపు 25 వేల మందితో నందిగామ గాంధీ సెంటర్లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బస్సు యాత్రకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నాలుగు మండలాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలను ఎంపిక చేశామన్నారు. చందర్లపాడు మండలం నుండి వచ్చే వాహనాలకు శ్రీకరం కళ్యాణ మండపం పక్కన, కెవిఆర్ కళాశాలలో పార్కింగ్– కంచికచర్ల మండలం నుంచి వచ్చే వాహనాలకు డాన్ బోస్కో బాయ్స్ హైస్కూల్‌లో పార్కింగ్ - అడవిరావులపాడు, లింగాలపాడు వైపు నుండి డివిఆర్ కాలనీ నుండి వచ్చే వాహనాలకు రామన్నపేట రోడ్డు ఆర్చి వద్ద - పల్లగిరి, రాఘవాపురం వైపు నుండి వచ్చే వాహనాలకు డాన్ బోస్కో బాయ్స్ హై స్కూల్ పార్కింగ్ స్థలాలుగా ఎంపిక చేశామని తెలిపారు. భారీ ర్యాలీకి ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. బహిరంగ సభకు వస్తున్న అతిథులకు, ర్యాలీకి ఎక్కడ అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు రూట్ మ్యాప్ రూపొందించుకున్నారు. కార్యక్రమంలో ఏసిపి జనార్ధన్ నాయుడు, అర్బన్, రూరల్ సీఐలు హనీష్, నాగేంద్రబాబు, ఎస్సైలు దుర్గా మహేశ్వరరావు, పండు దొర , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రక్తదానంపై అపోహలొద్దు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రక్తదానం గురించి అపోహలు వద్దని, ఆరోగ్యవంతులు రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగవుతుందని ప్రముఖ ఇమ్యూనో హిమటాలజిస్టు డాక్టర్ ఎన్.తులసీరామ్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్ నందు డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం 'రక్తం – రక్తం మార్పిడి ' అనే అంశంపై ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ తులసీరామ్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో రక్త సేకరణ విషయంలోగాని, నిల్వ విషయంలో గాని అత్యాధునిక పరిస్థితులు ఆవిర్భవించాయని అన్నారు. రక్తదాన విషయంలోగాని, రక్త స్వీకర్త విషయంలోగాని తీసుకునే జాగ్రత్తలు ఎంతో శాస్త్రీయంగా ఉన్నాయన్నారు. పూర్వకాలంలాగా రక్తం ఎక్కించగా రియాక్షన్లు, వ్యాధులు ఇపుడు బహు అరుదన్నారు. బాంబేగ్రూపు వంటి అరుదైన గ్రూపులను కూడా అతి తేలికగా గుర్తించడం ఉందన్నారు. బ్లడ్ బ్యాంకులలో నేట్ టెస్టు ద్వారా ప్రమాదకరమైన వైరల్ ఇన్‌ఫెక్షన్లని కూడా సునాయాశంగా గుర్తించడం ఉందన్నారు. రక్తదానం గురించి అపోహలు విడనాడి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

సాబ్జీకి పలువురి నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : ఉదయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణాన్ని చింతిస్తూ జనవి జ్ఞానవేదిక నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సాబ్జీ చిత్రప టానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఆయన చేయాలను అమలు చేస్తామని నాయకులు ప్రతిజ్ఞపూనారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎల్. గంగాధర్, జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్, జిల్లా మాజీ కార్యదర్శి ఎం.హరికష్ణ, మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, అధ్యక్షులు ఎం.సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి తిరువూరులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మతి పట్ల నందిగామ యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలియజేశారు శనివారం సాయంత్రం నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్ జి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులుగా , ఎమ్మెల్సీగా షేక్ సాబ్ జి ఉపాధ్యాయ రంగానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరినాథ్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ కుంచం లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

నందిగామలో షాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

మేనేజ్‌మెంట్ ట్రైనింగ్‌కు 60 మంది

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 60 మంది విద్యార్థులు మేనేజ్‌మెంట్ ట్రైనీ (సేల్స్)కి ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు శనివారం తెలిపారు. సంవత్సరానికి 3 లక్షల జీతంతో ఎంపికైన వీరిని కళాశాల ఎంబిఎ విభాగాధిపతి ఆదిశేషారెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ డాక్టర్ సుజిత్, కుమార్ రాత్, వేణుగోపాల్, కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు ప్రగతి పత్రాలు

ప్రజాశక్తి - తిరువూరు : విద్యా శాఖ ఆదేశాల మేరకు తిరువూరు మండలం గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లి తండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అర్ధ వార్షిక పరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ప్రగతి పత్రాల్లో పొందుపరచి విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేశారు. పిల్లల ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లి తండ్రులకు సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్ర ప్రసాద్, రాంప్రదీప్, రామారావు, సుదర్శన్ పాల్గొన్నారు.

పలు కోర్సులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) నిర్వహించే బి.ఎడ్, బి.ఎస్.సి నర్సింగ్, పి.హెచ్‌డి కోర్సులకు 2024 సంవత్సరానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డా. కె.సుమలత శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను దేశవ్యాప్తంగా జనవరి 7వ తేదీ 2024 ఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకోవడానికి 31 డిసెంబర్ 2023 ఆఖరు తేదీగా యూనివర్సిటీ నిర్ణయించిందని, అలాగే అర్హతగల అభ్యర్థులు ఇగ్నో వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఇతర వివరాలకు కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా ఫోన్ నెంబర్ 0866–2565253 నెంబర్ ద్వార సంప్రదించాలన్నారు.

కొత్త ఓటర్ల నమోదు

ప్రజాశక్తి - వీరులపాడు : మల్టిపుల్ ఓట్లను గుర్తించి వాటిని తీసివేయటానికి రెవెన్యూ యంత్రాంగాన్ని సజావుగా నడిపించేందుకు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని నందిగామ ఆర్‌డిఓ పి.సాయిబాబు అన్నారు. పెద్దాపురం గ్రామంలో కొంత మంది ఓటర్లకు మండల తహశీల్దార్ బి.ఆశయ్య నోటీసులు జారీచేశారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ఓటర్ల ఆధారాలతో మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయానికి రావడంతో, ఆర్డీఓ విచారణకు హాజరయ్యారు. బాధితుల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.

ఇంధన వారోత్సవాలు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం జాతీయ ఇంధన వారోత్సవాలు సందర్భంగా దయానంద్ ఆంగ్లో వేదిక పాఠశాల నందు చీఫ్ ఇంజనీర్ ఓ అండ్ యమ్, పి. నవీన్ గౌతమ్ అవగాహన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భముగా చీఫ్ ఇంజనీర్ ఓ అండ్ యమ్, పి. నవీన్ గౌతమ్ మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయమని చాటి చెప్పడానికే ఇంధన పొదుపు దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. తదుపరి ఎనర్జీ కన్సర్వేషన్ అంశంపై వక్తత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు.

అభివాదం చేస్తున్న ఉత్సవ కమిటీ నేతలు

బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు, వెంకట్రావు తదితరులు

ఉత్సాహంగా 'పిల్లల పండుగ'

ప్రజాశక్తి-గన్నవరం : బాలబాలికల్లో విజ్ఞానం,వికాసం, వినోదం(ట్రిపుల్ 'వి') పెంపొందాల్సిన ఆవశ్యకత పెరుగుతోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో దివంగత వల్లభనేని రమేష్ చంద్ ప్రాంగణంలో కాట్రగడ్డ రవీంద్ర వేదికపై గన్నవరం బాలోత్సవం ద్వితీయ "పిల్లల పండుగ " వేడుకలు అత్యంత ఉత్సాహంగా శనివారం జరిగాయి. గన్నవరం బాలోత్సవం కమిటీ అధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా విజయవాడ బాలోత్సవం కార్యనిర్వహక అధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు మాట్లాడుతూ... బాల బాలికలు చదువుతో పాటు సాంస్కతిక, క్రీడా రంగాల్లోనూ, కళాత్మక,సాంఘిక రంగాల్లో రాణించాలని అన్నారు. బాలోత్సవం వేడుకలు నిర్వహించడానికి చాలా ఖర్చవుతుందని, అయినా దాతల సహకారంతో ఈ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.వి గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ మాట్లాడుతూ కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు, డాన్సులు వంటి రంగాల్లో రాణిస్తే మంచిదని పిల్లలకు సూచించారు. సీఈఓ వీర్ల జ్యోతిబస్సు మాట్లాడుతూ.. ఇదొక చక్కటి కార్యక్రమం అన్నారు. పిల్లల్లో మెకానికల్ స్కిల్స్ ను తగ్గించి విజ్ఞానం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ బాలోత్సవం కమిటీ కార్యదర్శి పిన్నమనేని మురళీకష్ణ మాట్లాడుతూ.. బాలోత్సవం వేడుకల ద్వారా పిల్లల్లో ఐక్యత పెరుగుతుందన్నారు. ఈ వేడుకలు 18 జిల్లాల్లో విస్తరించాయని, వేల సంఖ్యలో పిల్లలు పాల్గొని తమలోని ప్రతిభను బయటకు తీస్తున్నారని చెప్పారు. గన్నవరం బాలోత్సవం కమిటీ అధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పసి హదయాల్లో వికాసం పెంపొందించాలని లక్ష్యంతో సాంస్కతిక, సాంఘిక రంగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, గన్నవరం బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షులు గన్నె వెంకట్రావు, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఝాన్సీ రాణి, అమరావతి బాలోత్సవం ఉపాధ్యక్షులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పిల్లల పండుగ ప్రారంభంలో జాతీయ పతాకాన్ని సిహెచ్.మల్లికార్జునరావు, బాలోత్సవం ప్రతాకాన్ని జ్యోతి బస్సు ఆవిష్కరించారు. ప్రముఖ వ్యాఖ్యాత కొల్లి సత్య జగదీశ్వరరావు సంధానకర్తగా వ్యవహరించారు. బాలోత్సవం కమిటీ సభ్యులు మరీదు వరప్రసాద్, దాసరి నవభారతి, మధుసూదన రావు, అనుమోలు వెంకటేశ్వరరావు పోటీలను పర్యవేక్షించారు. కాట్రగడ్డ రవీంద్ర వేదికపై జానపదం నత్యాలు, విచిత్ర వేషాలు, స్పీడ్ డాన్స్ వంటి పోటీలు నిర్వహించారు. కీ. శే.కడియాల రాఘవరావు వేదికపై పాటల పోటీలు జరిపారు. రోటరీ క్లబ్ వేదికపై క్లాసికల్ డాన్స్ పోటీలు పెట్టారు. ఘంటసాల వెంకటేశ్వరరావు వేదికపై కోలాటం పోటీలు జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది. పోటీల నిర్వహణకు ఆర్థికంగా సహకరించిన పెద్దలకు ప్రత్యేకంగా కమిటీ ధన్యవాదాలు ప్రకటించింది.

డాన్సులతో అదరగొట్టిన విద్యార్థులు

- ఆలోచింపజేసిన ప్రదర్శనలు

బాలల్లో ఉన్న సజనాత్మకతను వెలికితీసి.. వారిలోని ప్రతిభాపాటవాలను చాటిచెప్పేందుకు గన్నవరంలో శనివారం నిర్వహించిన ద్వితీయ బాలల పండగ (బాలోత్సవం)కు అనూహ్య స్పందన లభించింది. దాదాపు 54 పాఠశాలలకు చెందిన బాలబాలికలు వివిధ అంశాల్లో తమ ప్రతిభను చాటేందుకు బాలోత్సవంను వేదికగా చేసుకున్నారు. గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు వల్లభనేని రమేష్ చంద్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 15 వేదికలపై జూనియర్, సీనియర్ విభాగాలకు పోటీలను నిర్వహించారు. కథారచన, భరతనాట్యం, కూచిపూడి, నీతిపద్యాలు, చిత్రలేఖనం, వకత్వం, ఏకపాత్రాభినయం, ఫోక్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్, స్పెల్బీ, సినీ, లలిత, జానపద గీతాలు, క్విజ్, వ్యర్థంతో అర్థం, మట్టి బొమ్మలు, ఫ్యాషన్ షో, రైతు, సామాజిక రుగ్మతలపై నాటికలు, డాన్సులు బాల బాలికలు ఆద్యంతం ఆకట్టుకునే రీతిలో ప్రదర్శనలు ఇచ్చి చూపర్ల కళ్ళను కట్టి పడవేశారు. గన్నవరంలోని స్రవంతి హై స్కూల్, స్వేశ్రం పబ్లిక్ స్కూల్ బాలికలు కోలాటంలో గెలుపు కోసం నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడ్డారు. బాపులపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రైతులు పడుతున్న బాధలను పాటలో డాన్స్ ద్వారా ఎంతో చక్కగా ప్రదర్శన ఇచ్చి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. అనేక మంది విద్యార్థులు వ్యర్థ వస్తువులతో అద్భుతాలు సష్టించి వేదికపై ప్రదర్శించడం, వాటి ప్రయోజనాలను వివరణాత్మకంగా విశ్లేషించడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎందుకూ పనికిరావనుకున్న వస్తువులను ఎలా ఉపయోగిం చుకోవచ్చు అన్న అంశాన్ని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆలోచించేలా వివరించారు. ఇక చెత్త కాగితాలతో తమకేం పని అనుకునే వారికి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవచ్చో విద్యార్థులు వివరించారు. బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని వివిధ ప్రైవేటు స్కూల్లో నుంచి వచ్చిన బాలబాలికలు చేసిన జానపద, కూచిపూడి నత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్, తమ వేషభాషల తో, హావభావాలతో ఇచ్చిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరింపజేశాయి.

విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

మాట్లాడుతున్న బాలోత్సవం కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

మాట్లాడుతున్న గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్

జెండాను ఆవిష్కరిస్తున్న చలువాది మల్లికార్జునరావు

విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

గుడివాడ విద్యావికాస్‌కు జాతీయ ఉత్తమ విద్యాసంస్థ అవార్డు

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 15న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన జాతీయస్థాయి ఉత్తమ విద్యాసంస్థల అవార్డుల ప్రదానోత్సవంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యావికాస్‌కు బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ఎక్స్ అవార్డును విద్యావికాస్ సంస్థ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు (కెఎస్ఆర్) అవార్డును అందుకున్నారు. శనివారం స్థానిక విద్యావికాస్‌లో జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డు సాధించినందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ముప్పాల సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు మాట్లాడారు.

సెమీ క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 20న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకలకు అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్. కలెక్టర్ ఢిల్లీరావు సంబంధింత అధికారులను ఆదేశించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో పాల్గొనున్నారన్నారు . వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసే సుమారు 2,500 మంది చర్చి ఫాదర్లతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దష్ట్యా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దూరప్రాంతం నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆకాశంలో కూరగాయల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయిస్తున్నారు. ఇక బయట మార్కెట్లలో మరో 20 శాతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉంటే మిచౌంగ్ తుపాను కారణంగా పంటలు దెబ్బతినడంతో రేట్లు పెరిగాయని, మరో వారం పది రోజులు గడిస్తే కానీ సాధారణ పరిస్థితులు నెలకొనవని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఉల్లిపాయలు రైతు బజార్లలో రూ.38 వరకు అమ్ముతుంటే బయట కిలో రూ.50 నుంచి రూ.60 లెక్కన విక్రయిస్తున్నారు. రైతు బజార్లలో నాణ్యత లేని థర్డ్ గ్రేడ్ క్వాలిటీ సరుకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు బయట మార్కెట్‌ను ఆశ్రయిస్తున్నారు. అలాగే కొంతమంది వ్యాపారులు కృత్రిమ డిమాండ్ సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటుంటున్నారు. వీటిని కట్టడి చేయడంలో అధికారులు చోద్యం చూస్తున్నారని వినియోగదారులు విమర్శిస్తున్నారు.

కొండపల్లి పాఠశాలకు చుక్కపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చక్కపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వితరణ అందజేశారు. ట్రస్టు తరపున చుక్కపల్లి సుధా విచ్చేసి రూ.45 వేల విలువైన మైక్ సెట్‌ను విద్యార్థినులు ఆడుకునేందుకు రూ.40 వేల విలువైన క్రీడా సామాగ్రిని, రూ.30 వేల విలువైన హ్యాండ్‌బాల్ గోల్‌పోస్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చక్కపల్లి సుధా మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను తప్పక గౌరవించాలని, క్రమశిక్షణతో మెలగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థినులు కూడా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. పాజిటివ్ థికింగ్ కలిగి ఉండి పదిమందికీ సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సూత్రాలను పాటించిన వారు జీవితంలో ఉత్యున్నతస్థాయికి చేరుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.పద్మలత తదితరులు చుక్కపల్లి సుధకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమెను పూలమాలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

చక్కపల్లి సుధను సత్కరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

ఎకెటిపిఎంలో పేరెంట్స్ మీటింగ్

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని ఎకెటిపిఎం హైస్కూల్‌లో శనివారం ఎస్ఎ-1 పరీక్ష నిర్వహించారు. అనంతరం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులకు పరీక్షలో ఎన్ని మార్కులు వచ్చాయనే విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వీక్‌గా ఉన్నారో ఆ సబ్జెక్టులను ఇంటి వద్ద కూడా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతేకాకుండా స్కూల్లో ప్రతిరోజు సాయంత్రం 4 నుండి గంటల వరకు ప్రత్యేక స్టడీ అవర్స్ కూడా ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మామిడి శ్రీనివాస్, టీచర్ రాజలక్ష్మి తెలిపారు.

మాజీ కార్పొరేటర్ కోటిలింగం 33వ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాజీ కార్పొరేటర్ శీలం కోటిలింగం 33వ వర్ధంతి ఆటోనగర్ కార్మికుల మౌలిక సదుపాయాల సాధన కమిటీ కన్వీనర్ లంక దుర్గారావు అధ్యక్షతన ఆటోనగర్లో ఫైవ్ స్టార్ కాంప్లెక్స్‌లో జరిగింది. ఈకార్యక్రమంలో కోటిలింగం చిత్రపటానికి ఏటిపి అధ్యక్షులు రాజనాల వెంకట రమణారావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా పనిచేసిన కోటిలింగం ఆటోనగర్ కార్మికులకు, తాను ప్రాతినిధ్యం వహించిన డివిజన్ల ప్రజల సమస్యల పరిష్కారానికి ఎనలేని కషి చేశారని వివరించారు. ఈకార్యక్రమంలో కోటిలింగం కుమారులు శీలం శివాజీ, లహరి వివిధ సంఘాల నాయకులు బంకపల్లి త్రిమూర్తులు, రావి రామచంద్రరావు, దోనేపూడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే అభివద్ధి సాధ్యం

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ప్రజాశక్తి - విజయవాడ, ఎ.కొండూరు, తిరువూరు : గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు, గౌరవం వస్తాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ఎ.కొండూరు మండలం రేపూడి తండాలో శనివారం కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ విస్తతంగా పర్యటించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తొలుత స్థానిక తండా వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద వివిధ శాఖల ద్వారా తండాలో గిరిజన సంక్షేమ అభివద్ధికి ఖర్చు చేస్తున్న నిధులు, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు.

IN THE COURT OF THE VI th ADDL DISTRICT JUDGE,KRISHNA AT MACHILIPATNAM
I.P NO; 17 /2021

Between;-
Ghantasala Karthik ...Petitioner
AND
1) Maturi Bhanu and others
.....Respondent NO 1

Respondent NO 1
1) Maturi Bhanu son of late Mohan Rao, Hindu, age about 28 years, resident of D.N0: 10/298, Nizampet, Machilipatnam (Bandar PJCJ)

Whereas above I.P is posted to on 21.12.2023 for your appearance,so you shall appear on 21.12.2023 at about 10.30 am either by imperson or through your pleader or Advocate before the Hon'ble court,otherwise the court decided the matter in your absence,as if you fail to appear I.e ex-party Order may be order.It is for your notice.

By order of court

Machilipatnam,
Dt: 16.12.2023.

K. Srimannarayana Murthy,
Advocate 16/448,
Machavaram Mettu,
Machilipatnam.

BEFORE THE CHIT ARBITRATOR DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 113 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira, Khammam District, Represented by its Branch Foreman, P. Anvesh, S/o, Venkateswar Rao, Age:32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT VERSUS

Mr. Podili Naresh, & 2 Others
To
Opponent No.2. Podili Mahesh, S/o. Rama Rao, Age: 37 years, Occ: Yamini Durga Fashions, Guntur, R/o.H.No.5-344, Rythupeta CM Road, Nandigama Town & Mandal, Krishna Dist: 521185 .
Opponent No.3. Podili Yamini Durga, W/o. Mahesh, Age: 29 years, Occ: Sarees Sales At Nandigama, R/o. H.No: 5-344, Rythupeta CM Road, Nandigama Town & Mandal, Krishna Dist: 521185

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1**,65,008**/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 09-01-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator,Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

నేడు పెన్షనర్స్ డే

ప్రజాశక్తి - విజయవాడ : ఎపిఆర్‌పిఎ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలో గల బాలోత్సవ భవనంలో జరిగే పెన్షనర్స్ డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

IN THE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA.
O.S.NO. 370/2014

Between :
Alla Anjamma and 7 others .... Plaintiffs
AND
Epuri Babu Rao and 234 others ...Defendants
Defendants:

1. 18. డావుల రత్నమణి, భర్త: సత్యం, వయస్సు: 46 సం.లు, డోర్.నెం.19-14/1-56, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
2. 31. ఈపూరి సంజీవరావు, తండ్రి: బాబూరావు, వయస్సు: 45 సం.లు, డోర్.నెం.19-14/ 1-66, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
3. 36. బొట్ట పైడిసెట్టి
4. 42. పున్నవరపు సూర్యనారాయణ, హిందూ, వయస్సు: 62 సం.లు, డోర్.నెం.19-14/ 1-9, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
5. 44. తాల్లూరి మరియమ్మ, భర్త: (లేటు) జోసఫ్, వయస్సు: 55 సం.లు, డోర్.నెం.19-14/1-53, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
6. 48. ఎస్ కె. హాసీనా బేగమ్, భర్త: ఎస్‌కె. నూర్, వయస్సు: 45 సం.లు, డోర్ నెం.19-14/ 1-126ఎ, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
7. 56. సింగంశెట్టి బ్రహ్మయ్య, తండ్రి: గోవిందు, వయస్సు: 57 సం.లు, డోర్. నెం.19-14/1-170, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
8. 77. పి. ప్రభాకరరావు, వయస్సు: 60 సం.లు, డోర్. నెం. 19-14/1-10, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
9. 81. షేక్ అలన్, తండ్రి: మహబూబ్, వయస్సు: 43 సం.లు, డోర్. నెం.19-14/1-14బి, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
10. 115. షేక్ మహబూబ్ ఆలీ, డోర్. నెం.19-14/1-47, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
11. 121 కోట నాగేశ్వరరావు, తండ్రి: సింగయ్య, వయస్సు: 54 సం.లు, డోర్. నెం.19-14/1-54&55, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
12. 122. ఎస్ కె. దుర్గాసాహెబ్, డోర్. నెం. 19-14/1-56, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
13. 126. కె. నరసింహారావు, వయస్సు: 47 సం.లు, డోర్.నెం. 19-14/1-62ఎ, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
14. 134. చవాన్ అర్జునరావు, తండ్రి: విష్ణు, వయస్సు: 39 సం.లు, డోర్.నెం.19-14/1-72, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
15. 136. కె. కృష్ణవేణి, వయస్సు: 43 సం.లు, డోర్.నెం. 19-14/1-72బి, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
16. 147. కె. కోటేశ్వరరావు, తండ్రి: నల్లయ్య, డోర్. నెం. 19-14/1-96, ఓల్డ్ రాజరాజేశ్వరి పేట, విజయవాడ.
17. 156. పి. విజయ్ కుమార్, తండ్రి: క్రిష్టోఫర్, వయస్సు: 47 సం.లు, డోర్.నెం. 19-14/1-105/1, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
18. 160. పొట్లపల్లి దుర్గామషవి, భర్త: గోవింద, వయస్సు: 47 సం.లు, డోర్. నెం. 19-14/1-109, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
19. 161. కె. సుబ్బారావు, వయస్సు: 48 సం.లు, డోర్. నెం. 19-14/1-109/1, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
20. 167. ఎన్ కె. తైరున్నీసా బేగం, ముస్లిం, డోర్. నెం.19-14/1-112, ఓల్డ్ రాజరాజేశ్వరి పేట, విజయవాడ.
21. 169. మహమద్ బీబీ, తండ్రి: భాష, ముస్లిం, వయస్సు: 43 సం.లు, డోర్.నెం. 19-14/1-115, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
22. 170. ఎమ్. రంగారావు, హిందూ, వయస్సు: 49 సం.లు, డోర్. నెం.19-14/1-116ఎ, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
23. 180. పి. సూర్యకాంతం, హిందూ, వయస్సు: 52 సం.లు, డోర్.నెం. 19-14/1-133, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
24. 181. సిహెచ్. పాపాయమ్మ, వయస్సు: 53 సం.లు, డోర్.నెం. 19-14/1-134, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
25. 183. ఎమ్. సన్యాసిరావు, వయస్సు: 49 సం.లు, డోర్. నెం. 19-14/1-136, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
26. 194. జె. సూర్యనారాయణ, డోర్. నెం. 19-14/1-147, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
27. 229. టి. లక్ష్మీ మంగతాయారు, వయస్సు: 45 సం.లు, డోర్. నెం. 19-14/1-186, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, విజయవాడ.
28. 231. ఎమ్. వెంకటేశ్వర్లు, డోర్. నెం. 19-14/1-187/189/1, ఓల్డ్ రాజరాజేశ్వరి పేట, విజయవాడ.
29. 232. ఖాజా మహ్మదుద్దీన్, తండ్రి: ఎమ్.డి. బషీర్, వయస్సు: 49 సం.లు, డోర్. నెం.19-14/1-189/3, ఓల్డ్ రాజరాజేశ్వరి పేట, విజయవాడ.

పై నెంబర్ ఒ.ఎస్. నెం. 370/2014 ఆళ్ళ అంజమ్మ మరియు ఇతరుల, డిఫెండెన్స్ పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో సమన్లు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది: 28-12-2023కు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 ని.లకు డిఫెండెన్స్ కాని వారి తరపున అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనవలెను. లేని యెడల దావాను మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 28-12-2023

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

మహమ్మద్ ఆరీఫ్
డిఫెన్‌డెంట్ తరపు న్యాయవాది
మాచవరం, విజయవాడ-4

విజయవాడ
ది.16-12-2023

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మె శనివారానికి ఐదోరోజుక చేరింది. పలుచోట్ల అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకొని సమ్మెలో పాల్గొన్నారు. గన్నవరంలో జరిగిన దీక్షా శిబిరాన్ని ఎంఎల్‌సి కెస్ లక్ష్మణరావు సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-గన్నవరం : అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత అని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమస్యల పరిష్కారం కోసం ఐదు రోజులుగా అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమ శిబిరాన్ని శనివారం లక్ష్మణరావు సందర్శించి మద్దతు తెలిపారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని అంగన్వాడీలు ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో కార్మికులు పోరాటం చేయకుండా సమస్యలు పరిష్కారమయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కార్మికులకు వాగ్దానాలు నెరవేర్చక ప్రజా ఉద్యమాలను పోలీసులతో అణచివేయాలని చూస్తున్నారని చెప్పారు. వేతనాలు పెంచకపోగా ప్రస్తుతం పని భారం పెరిగి అంగన్వాడీ కార్మికులు అల్లాడిపోతున్నారనీ పేర్కొన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యలు పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం గన్నవరం డివిజన్ నాయకులు రమాదేవి, సిఐటియు నాయకులు కే.వెంకటేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి, కడవకొల్లు రామరాజు, మల్లవల్లి సాంబశివరావు, వై. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు అంగనవాడి ప్రాజెక్టు ఆఫీస్ ముందు జరిగిన దీక్షా శిబిరంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి పాల్గొని మాట్లాడారు. ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని స్మిత దేవినేని గౌతమ్, తెలుగుదేశం నాయకులు గుర్ర వెంకట్ జనసేన నాయకులు పెనమలూరు నియోజకవర్గం స్థాయి నాయకులు పులి కామేశ్వరరావు, తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడింటి నరేష్ ,బి రాజేష్, ఎస్. బాలగంగాధర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లతా ఇందిరా లక్ష్మీ ప్రసన్న, కనక రత్నం, విజయలక్ష్మి నలినీ కుమారి, రేవతి, కాలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లిలో జరిగిన ధర్నాలో అంగన్‌వాడీలు మోకాళ్ళపై నిలబడి కళ్ళకు గంతలకు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజీటి శివ శ్రీనివాసరావు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్న మండ లానికి చెందిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)** : ఐదురోజులుగా అంగన్ వాడీలు ఆందోళన చేస్తున్నా జగన్ జగన్ ప్రభుత్వం పట్టించుకోకుండా అంగన్వాడీలపై జగన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించడం దుర్మార్గం అని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం ధర్నాచౌక్ లో అంగన్వాడీల చేస్తున్న సమ్మెకు శనివారం రవీంద్ర మద్దతు తెలిపారు. తొలుత ఎమ్మెల్సీ బాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు, రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమ దేవి, సమ్మె మచిలీపట్నం ప్రాజెక్టు ఆధ్యక్ష ,కార్యదర్శులు సి హెచ్ నాంచారమ్మ ,పి.రెజీనా రాణి పాల్గొన్నారు. టిడిపి మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కుంచే దుర్గాప్రసాద్ నాని, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్, సులోచన, తెలుగు మహిళా అధ్యక్షురాలు నీరజ, జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ, సంఘీ భావం తెలిపిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని రోడ్డుపై మోకాలపై న నిలబడి నిరసన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరాన్ని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సిహెచ్, సుధీర్ సిపిఎం పార్టీ నాయకులు శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ కరీముల్లా పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, రాజారత్నం, కోశాధికా సిహెచ్ భవాని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దీక్షకు శనివారం అయిదవ రోజు పలువురు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సిపిఎం పార్టీ నాయకులు బండి ఆదిశేషు దోనే సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సింగోతు, నాగేంద్రం సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. అలాగే జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి అన్నపురెడ్డి నాగమణి గాదె సుశీల కే పాములమ్మ ఎం రాణి విజయ రాణి సువర్ణ కుమారి లతోపాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడివాడ రూరల్:** అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఉదృతం చేస్తామని సీపీఎం పార్టీ గుడివాడ కార్యదర్శి అర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న ధర్నా శనివారానికి ఐదవరోజుకు చేరుకుంది. అంగన్‌వాడిలు మూతికి నల్ల రిబ్బన్‌లతో తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీత, రజని, అంగన్‌వాడిలు పాల్గొన్నారు.

గన్నవరంలో...

చల్లపల్లిలో...

బంటుమిల్లిలో..

నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం : ఎడిఎ

ప్రజాశక్తి కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఇరాలి గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను అవనిగడ్డ వ్యవసాయ శాఖ ఎడిఎ జే.ఎస్. జయప్రద స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల తో కలిసి పరిశీలించారు. తుఫాను కారణంగా చేతికి వచ్చిన పంట తీవ్రంగా దెబ్బతిని, పంట పొలాల మొత్తం నీటిలో ఒరిగిపోయాయని, మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాల నమోదు ప్రక్రియ శరవేగంగా జరుగుతుందని, రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి యమ్.శ్రీధర్, రామకష్ణాపురం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.నాగలక్ష్మి కోడూరు పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ పేరే బాబు రావు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ హైస్కూల్లో సెమీ క్రిస్టమస్ ,44 వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత గణనీయంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వికార్ జనరల్ మువ్వల ప్రసాద్, కష్ణా జిల్లా విద్యాశాఖాధికారి తాహిరా సుల్తానా, పారీష్ ప్రీస్ట్ హెూలీ క్రాస్ చర్చి పాదర్ ఐ.ఎమ్. స్వామినాదమ్,3 వ డివిజన్ కార్పొరేటరు రామ్ శెట్టి వాణిశ్రీ, కరస్పాండెంట్ సెయింట్ విన్సెంట్ పల్లోటి స్కూల్ పెడన, ఫాదర్ తిరుమల జోజిరెడ్డి, మచిలీపట్నం నిర్మలా హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుధా సూపాయి, డాక్టర్ వి. వంశీ కష్ణ, మరియు ఎన్ .తంబి ప్రశాంక్, పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ వల్లే విజయ జోజి బాబుగా, ప్రిన్సిపా సిస్టర్ షిబియాంటోని పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ఏసుక్రీస్తు పుట్టుకకు సంబందించిన విషయాలు వివరించారు.

బందరు పార్లమెంట్ అభ్యర్థిగానే పోటీ : బాలశౌరి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బందరు పార్లమెంటు అభ్యర్థిగా నే పోటీ చేస్తానని బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి స్పష్టం చేశారు. శనివారం నాగాయలంక మండలం బర్రంకల గణిపేశ్వరం గ్రామాల మధ్య మంగళేటి డ్రె న్ పై రూ 80 లక్షల వ్యయంతో నిర్మించనున్న వంతెనకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తో కలిసి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను తూచా తప్పకుండా శిరసా వహిస్తామని తెలిపారు. త్వరలోనే ఏటి మొగ ఎదురు మండి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024లో గెలుపే లక్ష్యంగా 175 స్థానాల్లో ఒక ప్రణాళికను రూపొందిస్తున్నారని తెలిపారు. అభ్యర్థులను మార్చడం అది సర్వసాధారణమైనదని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నేతలు దీన్ని పెద్ద రాధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నాగాయలంక జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, మోకా బుచ్చిబాబు,, ఎంపీపీ తుంగల సుమతి దేవి, నాగాలంక మండల పార్టీ అధ్యక్షులు బాగాది వెంకట శేషగిరిరావు పాల్గొన్నారు

టిడిపి జెండా ఎగురవేద్దాం : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కలసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. గుడివాడ టిడిపి ఇంఛార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం అలంకృత ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది. తొలుత టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నియోజక వర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాములు ముందుగా యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభిం చారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గుడివాడలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను చూసి కొడాలి నాని నిద్రపోడని, మంత్రిగా కొడాలి నాని చాలా అవినీతికి పాల్పడ్డాడన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై సంబంధం లేని

కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రావి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మంత్రిగా కొడాలి నాని వేల కోట్ల రూపాయిలు దోచుకున్నాడని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ 20 ఏళ్లలో గుడివాడ నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురైందని, ఒక తరం వెనకబడి పోయిందన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దాల ఇశాక్, మాజీ జెడ్పిటిసి సాయన పుష్పవతి, మహిళా మండలి అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పాల్గొన్నారు.

కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల విజయవాడలో హెూమీబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన రీజనల్ మేథమేటిక్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్ష రెండవ లెవల్ ప్రతిభ కనబరిచి 3వ లెవల్‌కు గుడివాడ కెకెఆర్ గౌతమ్ 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీ ప్రసాద్, జ్యోతి, జబ్రీనా, ఎం రామిరెడ్డిలు తెలపారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో వారు మాట్లాడుతూ ఇంటర్ నేషనల్ మేథమేటిక్స్ 3వ లెవెల్ అర్హత సాధించిన పి నవదీప్, సిహెచ్ ఉజ్వల్‌రాయ్, బి వి చంద్రశేఖరరెడ్డి, జె లీలాస్త్రాఇక్, సిహెచ్ వెంకటసాయి అనీష్‌లు జనవరి 21న జరిగే పరీక్షలకు హాజరవడం జరుగుతుందన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి : ఎంపి

ప్రజాశక్తి-చల్లపల్లి : మత్స్యకారుల అభివద్ధికి కషి చేస్తున్నట్లు మచిలీపట్టణం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. శనివారం ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు కలిసి చల్లపల్లి మండలం నడకుదురులో రూ.9.20 లక్షలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభించారు. రూ.15లక్షలతో మత్స్యకార భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివద్ధికి కషి చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చేకు చిన్నరాట్నాలు, పంచాయతీరాజ్ డీఈ బండారు వెంకటేశ్వరరావు, ఏఈ బొప్పన వేంకటేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని) పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు అర్హత

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : ఇష్టంతో కూడిన కష్టంతోనే అన్నిరంగాల్లో సమున్నత లక్ష్యాల్ని సాధించవచ్చని హెచ్‌ఎం నిర్మల విద్యార్థులకు సూచించారు. వీరవల్లి హైస్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు అర్హత సాధించడంతో శనివారం ఉపాధ్యాయులతో కలిసి వారిని అభినందించారు. క్రీడాపోటీల్లో పాల్గొనడం వల్ల సమిష్టితత్వం, క్రీడాస్ఫూర్తి పెరుగుతాయన్నారు. కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచిన సందీప్, షరీఫ్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని శిక్షణ ఇచ్చిన వ్యాయా మోపాధ్యాయుడు వి.లక్షణరావు వివరించారు. ఈ కార్యక్రమంలో కష్ణారావు, %క్ష్మీ% రమణగోపాల్ తదితర ఉపాధ్యాయులతో పాటు విద్యా కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను, తర్ఫీదు నిచ్చిన లక్షణరావును అభినందించారు.

కౌలు రైతుకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ : అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డ వి కొత్తపాలెం గ్రామానికి చెందిన బాదర్ల సూర్య ప్రభాకరరావును జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు పరామర్శించారు. అవనిగడ్డ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న సూర్య ప్రభాకర్ రావుని శనివారం వైద్యశాలకు వెళ్లిన పాపారావు పరామర్శించి ఆయన కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్రావు అం డ్రా జూ శ్రీనివాసరావు అవనిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతును పరామర్శిస్తున్న చిలకలపూడి పాపారావు

కోడూరులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కోడూరు : టిడిపి జనసేన పార్టీల సమిష్ఠ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యం అవుతుందని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోడూరు 194 బూత్ పరిధిలో గల నరసింహపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ ,బూత్ ఇంచార్జ్ యలవర్తి వెంకటేశ్వరరావు, గోగినేని సోమశేఖర రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడులోని 175,182 బూత్‌లలో తుమ్మలపల్లి హరికష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు ఏనుగ జయ ప్రకాష్ ,కొండా నాగేశ్వరరావు, నీరుకొండ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రభుత్వంతో తాడోపేడో

సమ్మెలో అంగన్వాడీలు - విజయవంతంగా మహాధర్నాను ముగించిన ఆశాలు

నిరవధిక సమ్మె, 36 గంటల మహాధర్నాలతో తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఎంత ప్రాధాన్యతగలవో అంగన్వాడీ వర్కర్లు, ఆశాలు ప్రభుత్వం దృష్టికి తేలగలిగారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 12వ తేదీ నుండి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగారు. అలాగే ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఆశాలు కూడా ఈనెల 14వ తేదీ నుండి 36 గంటల మహాధర్నాలకు పూనుకున్నారు. అంగన్వాడీలు, ఆశాలు చేస్తున్న, చేసిన ఉద్యమాలను పూర్తిగా విజయవంతం చేయడం ద్వారా తమ మధ్య ఐక్యత ఎంతగా ఉందో చాటిచెప్పగలిగారు. 12వ తేదీ నుండి విజయవాడ, మచిలీపట్నం ధర్నా చౌక్‌లు వారి వారి నిరసనలతో దద్దరిల్లాయి, ఇంకా దద్దరిల్లుతూనే ఉన్నాయి. వారి నినాదాలతో ఆయా ప్రాంతాలు హోరెత్తాయి, ఇంకా హోరెత్తుతూనే ఉన్నాయి. వేలాది మంది అంగన్వాడీలు విజయవాడ, మచిలీపట్నం బాటపట్టి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలనే లక్ష్యంతో ఐదు రోజులుగా మొక్కవోని దీక్షతో తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. అంతేగాక అన్ని మండలాల్లోనూ సమ్మెలో పాల్గొనడంతోపాటు మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసనకూ దిగారు. దీంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయాయి. వీరి సమ్మెకు పెద్దఎత్తున సంఘీభావం లభిస్తోంది. వివిధ ప్రజా, కార్మిక, ఉద్యోగ, మహిళా, విద్యార్థి, యువజన, రైతు, కౌలు రైతు, ఆవాజ్ తదితర సంఘాలు, అసోసియేషన్ల నేతలతోపాటు పలు పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కూడా పూర్తి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మొండిగా వ్యవహరిస్తోంది. వారి సమస్యలను పరిష్కరించకపోగా, వారిపై కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తోంది.

ప్రజాస్వామ్య యుతంగా, శాంతియుతంగా చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వివిధ రూపాల్లో అంగన్వాడీలపై బెదిరింపులకు దిగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను సచివాలయ సిబ్బందితో బలవంతంగా పగలకొట్టించడంతో పాటు రికార్డులను వారి ఆధీనంలోకి తీసుకునేలా వత్తిడి చేస్తోంది. ఇప్పటికే పలు కేంద్రాల తాళాలను పగులగొట్టించింది. సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నడిపిస్తామంటూ హెచ్చరికలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే కృష్ణాజిల్లాలో అయితే జిల్లా స్థాయి అధికారి రంగంలోకి దిగి ప్రత్యక్షంగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడంతోపాటు అన్ని కేంద్రాలనూ తెరవాలనే మొండితనంతో ముందుకు వెళుతున్నారు. కానీ అనేక చోట్ల ప్రభుత్వ ప్రయత్నాలను స్థానికులు అడ్డుకుంటున్నారు. వారికి వివిధ ప్రజా సంఘాల నేతలు అండగా నిలబడుతున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలనే పట్టుదలతో అంగన్వాడీలు తమ సమ్మెను కొనసాగిస్తూ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

అలాగే ఆశాలు ఈనెల 14వ తేదీ నుండి 36 గంటల మహాధర్నాకు దిగారు. విజయవాడ, మచిలీపట్నం ధర్నా చౌక్‌లకు వేలాది మంది తరలి వచ్చి ఈ ఆందోళనలో పాలుపంచుకున్నారు. గురువారం రాత్రి ఆయా ప్రాంతాల్లో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. చలి తీవ్రతను, దోమల ఉధృతినీ తట్టుకుని అక్కడే నిద్రించి తమ నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం కూడా తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. శుక్రవారం మచిలీపట్నంలో ఆశాలు తమ ఆందోళనను ఉధృతం చేసి కలెక్టరేట్ ముట్టడికి ఉపక్రమించారు. ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్‌కు వెళుతున్న ఆశాలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. బారీకేడ్లను సైతం తోసుకుని ముందుకు వెళుతున్న సమయంలో పోలీసులు, ఆశాల మధ్య తీవ్రస్థాయిలో తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీంతో ఆశాలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం గేటు వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పోలీసుల వైఖరికి నిరసనగా నినదించారు. ఆశాల ఆందోళనకు అనేక సంఘాలు పూర్తి మద్దతుగా నిలిచాయి. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ విజయవాడ ధర్నా చౌక్ వద్దకు వచ్చి ఆశాల ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆశాలు తమ 36 గంటల మహాధర్నాను విజయవంతంగా ముగించి తమ సమస్యలపై స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశాల సమస్యలను పరిష్కరించి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరిస్తే సరేసరి. లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరిస్తున్నారు.

- విహెచ్.రాజు

252 మందికి క్యాంపస్ ప్లేస్‌మెంట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో యాక్సెంచర్ కంపెనీకి 252 మంది విఆర్ సిద్ధార్థ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్ తెలిపారు. కానూరులోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. యాక్సెంచర్ అనేది గ్లోబల్ ఫార్చ్యూన్ సంస్థ అని ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కన్సల్టింగ్ సంస్థ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మాంద్యం అనిశ్చితి ఉన్నప్పటికీ విఆర్ సిద్ధార్థ విద్యార్థులు ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళాశాల ఇటీవల ప్లేస్‌హెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో వివిధ ప్రముఖ కంపెనీలు సిస్కో, ఒరాకిల్, అమెజాన్, ఐబిఎం, నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్, యాపిల్, వంటి కంపెనీలలో తమ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.

స్టేజ్-4 క్యాన్సర్‌కు చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అత్యంత అరుదైన, తీవ్రమైన స్టేజ్ -4 న్యూరో ఎండోక్రిన్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న మహిళకు అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏవోఐ) వైద్యులు విజయ వంతంగా చికిత్స నిర్వహించినట్లు సీనియర్ మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఎన్.సుబ్బారావు, మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ సృజన జోగాల తెలిపారు. నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ నందు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియచేశారు. స్టేజ్ -4న్యూరో ఎండోక్రిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళల తమ వద్దకు వచ్చినట్లు తెలిపారు. పరీక్షల అనంతరం సిగ్మోయిడ్ కోలన్‌లో అల్సరోప్రొలిఫేరేటివ్ పెరుగుదల ఉన్నట్లు బయాప్సీ నిర్ధారించినట్లు తెలిపారు. వెంటనే ఫేషెంట్‌కు చికిత్సను ప్రారంభించామని తెలిపారు. మొత్తం ఆరు సైకళ్ల కీమోథెరపీ అందించినట్లు తెలిపారు. నవంబరులో పీఈటీ సిటీ స్కాన్ చేయగా, వ్యాధి దాదాపు పూర్తి నిష్క్రియాత్మకంగా కనిపించిందన్నారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో విజయవంతంగా చికిత్సను అందించినట్లు తెలిపారు.

వంతెన నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని చందాపురం వంతెన నిర్మాణం చేపట్టాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.చందాపురం నల్ల వాగుపై ఉన్న బ్రిడ్జి డామేజ్ అయి ప్రమాదకరమైన స్థితిలోఉన్నదని, 30 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు జరిగే వంతెన కూలిపోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు నిరసన చేశారు.

కృష్ణా నదిలోకి చేపపిల్లలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మత్స్యకారుల జీవనోపాధి కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. భవానీపురంలో ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్‌లో శనివారం చేప పిల్లలను మేయర్ భాగ్యలక్ష్మి చేతులమీదుగా విడుదల చేశారు. ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్‌లో శనివారం 10 లక్షల చేప పిల్లల విడుదల చేశారని, డిసెంబర్ 18న సూరయ్యపాలెంలో 5.7 లక్షల చేప పిల్లలు, ఇబ్రహీంపట్నంలో 9.8 లక్షల చేప పిల్లలు విడుదల చేస్తారని మేయర్ అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఎన్టీఆర్ జిల్లాకి గాను 25.5 లక్షల చేప పిల్లలను మంజూరు చేశారని. లబ్ధిదారుని వాటా కింద ప్రభుత్వం చేప పిల్లల ఉత్పత్తి క్షేత్రంలో (తణుకు, నరసాపురం, మోటూరు, పెనమలూరు) లో ఉత్పత్తి చేసిన 15.30 లక్షల చేప పిల్లలను మరియు 10.20 లక్షల చేప పిల్లలను ప్రైవేట్ సీడ్ ఫామ్ నుండి కొనుగోలు చేసి రిజర్వాయర్‌లో విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న తొమ్మిది మత్స్య సహకార సంఘాలకు చెందిన సభ్యులకు, కుటుంబాలకు, 860 లైసెన్స్ దారులు లబ్ధి పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఆంజనేయ రెడ్డి, రహమతున్నీసా, వెస్ట్ ఎమ్మార్వో జాహ్నవి, మత్స్య శాఖ డిడి, ఎఫ్ డిఒ అఖిల, విఎఫ్ఎ డిలియా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నీ

- బాలికల వ్యక్తిగత కేటగిరీలో ఎపి అమ్మాయి సూర్య చరిష్మకు ప్రథమస్థానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో శనివారం సాయంత్రం 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ముగింపోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ నెల 12న ప్రారంభమైన టోర్నమెంటులో 25 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 325 మంది క్రీడాకారులు పాల్గొనగా వివిధ విభాగాల్లో విజేతలకు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి.అంకమ్మ చౌదరి, ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తిరాజు, టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.రవికాంత, పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, టోర్నమెంటు నేషనల్ అబ్జర్వర్ రాజురాణా తదితరులు పతకాలను ప్రదానం చేశారు. టోర్నమెంటులో విజయవాడ, సీతారాంపురంనకు చెందిన, సిద్ధార్థ మహిళా కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న టి.సూర్య చరిష్మ బాలికల వ్యక్తిగత విభాగంలో తొలిస్థానంలో నిలిచారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎస్.సంపత్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ జాతీయస్థాయి అండర్-19 బ్యాడ్మింటన్ టోర్నమెంటుకు ఆతిథ్యమివ్వడం, టోర్నీ విజయవంతం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

విజేతలతో జెసి సంపత్ కుమార్

బాలికల విభాగంలో సత్తాచాటిన తెలుగుతేజం టి.సూర్య చరిష్మకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆమె మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగున్న అత్యుత్తమ ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహదం చేస్తాయన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తిరాజు మాట్లాడుతూ టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, ఏపీ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి కేవీ రాధాకష్ణ తదితరులు టోర్నీ విజయవంతానికి కృషిచేశారన్నారు.

అలరించిన సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో సాంస్కృతిక ఉత్సవాలు అత్యంత వైభవంగా శనివారం జరిగాయి. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ సంప్రదాయ దుస్తులతో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాల విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాలలోని ఆహార పదార్థాలు, వస్త్రాలు, ఆచార వ్యవహారాలతో కూడిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుత ఈ కార్యక్రమాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.జ్ఞానమణి ముఖ్య అతిధిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని తెలిపారు. మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో సంప్రదాయ నృత్యాలు ఉన్నాయని

వాటిని విద్యార్థులు చక్కగా చేసి చూపించారన్నార. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు చక్కని విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని అన్ని విద్యా సంస్థల్లోనిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిసోర్, కరస్పాండెంట్ బాలశౌరి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ సగయరాజ్, కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి

వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డికి అవార్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విధుల్లో నిజాయితీ మరియు తన చుట్టూ జరిగే అన్ని సమస్యల వీద దష్టి పెట్టి తనదైన శైలిలో విధులు నిర్వహించి, దసరా మహోత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని తనదైన గుర్తుంపు పొందిన వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి డీజీపీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పలువురు చేసిన సేవలకు గాను డిజిపి అందిస్తున్న అవార్డులలో భాగంగా వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు దక్కించుకున్నారు.

కొండప్రాంత ప్రజలపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారంలో పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. శనివారం బాబు షఉ్యరిటి - భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్ అధ్యక్షులు భోగవల్లి నాగబాబు,యూనిట్ ఇంచార్జ్ తమ్మిన శేఖర్ ఆధ్వర్యంలో 48 డివిజన్ లో 117 బూత్ నందుచిట్టినగర్ సొరంగంవద్ద నూకాంబిక గుడి, సాధు జాన్ వీధి ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతు పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి కి కమర్షియల్ ఏరియాల్లో దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ కొండ ప్రాంతాల ప్రజల సమస్యల మీద లేదన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.